తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | ప్రొ. జయశంకర్ భూపాలపల్లి | మహబూబాబాద్ | నిర్మల్ | మంచిర్యాల | కొమురం భీం ఆసిఫాబాద్
సోమవారం 5 అక్టోబర్ 2026 | పేజీలు - 12

# కాసం ఫ్యాషన్స్ భవనంపై సందేహాలు!

- ఓపెన్‌కాస్ట్ సమీపంలో నాలుగు అంతస్తుల నిర్మాణం..
- అనుమతులపై స్పష్టత ఏదీ?
- నిర్మాణ భద్రతపై అధికారుల పరిశీలన ఎప్పుడంటూ ప్రశ్నలు..
- నిబంధనలు, ఎన్‌ఓసీలు, ఫైర్ సేఫ్టీపై పూర్తి వివరాలు వెల్లడించాలంటున్న స్థానికులు..




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణ ప్రధాన రహదారిపై నిర్మించిన కాసం ఫ్యాషన్స్ భవనంపై భద్రతకు సంబంధించిన సందేహాలు కొనసాగుతున్నాయి. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే నాలుగు అంతస్తుల భవనం నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా భూపాలపల్లి ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ప్రాంతానికి సమీపంలోనే ఈ భవనం ఉండటంతో నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, భవన ఎత్తు, నిర్మాణ ప్రమాణాలు, ఫైర్ సేఫ్టీ, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఇతర సంబంధిత అనుమతులపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కాసం ఫ్యాషన్స్ నూతన షోరూమ్ భవనం నిర్మాణంపై 'జనంసాక్షి'లో వచ్చిన కథనం పట్టణంలో చర్చకు దారితీసింది. ఓపెన్‌కాస్ట్ ప్రాంతానికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి వర్తించే నిబంధనలు ఏమిటి? సంబంధిత శాఖల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకున్నారు? నిర్మాణానికి ముందు స్థల స్వభావం, భూమి స్థిరత్వం, భద్రతా అంశాలను పరిశీలించారా? అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. భవనం నిర్మాణానికి స్థానిక సంస్థ నుంచి మంజూరైన బిల్డింగ్ పర్మిషన్‌లో ఎన్ని అంతస్తులకు అనుమతి ఇచ్చారు? వాస్తవంగా నిర్మించిన అంతస్తుల సంఖ్యకు, అనుమతి పత్రాల్లో పేర్కొన్న వివరాలకు మధ్య ఏమైనా తేడా ఉందా? అన్నది తేలాల్సి ఉంది. భవన నిర్మాణ అనుమతులు, ప్లాన్ అప్రూవల్, సంబంధిత శాఖల క్లియరెన్స్‌లు, ఫైర్ సేఫ్టీ అనుమతులు తదితర అంశాలను అధికారులు పరిశీలించి ప్రజలకు వివరించాలని స్థానికులు కోరుతున్నారు.

### ఓపెన్‌కాస్ట్ సమీపమే కీలక అంశం..

భూపాలపల్లి ప్రాంతం బొగ్గు గనులకు ప్రసిద్ధి చెందిన ప్రాంతం కావడంతో ఓపెన్‌కాస్ట్ సమీపంలోని నిర్మాణాల విషయంలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి అవసరమనే అభిప్రాయాలు ఉన్నాయి. భారీ వాణిజ్య భవనాల్లో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగించే అవకాశం ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షితంగా బయటకు తరలించే ఏర్పాట్లు ఉన్నాయా? అగ్నిప్రమాదం వంటి ఘటనలు చోటుచేసుకుంటే ఫైర్ సిబ్బంది సులభంగా చేరుకునేలా మార్గాలు ఉన్నాయా? అన్న అంశాలపైనా సమగ్ర పరిశీలన అవసరమని పలువురు పేర్కొంటున్నారు.

### అధికారుల తనిఖీ ఎప్పుడూ?

భవనం ప్రారంభోత్సవం సమీపిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. భవన నిర్మాణ అనుమతులు, అంతస్తుల వివరాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు, పార్కింగ్, అత్యవసర మార్గాలు, నిర్మాణ భద్రత తదితర అంశాలపై మిగతా 7లో..



# పోలీసుల ఉక్కుపాదం
# గంజాయి సాగు గుట్టురట్టు

- 364 గంజాయి మొక్కలు స్వాధీనం

**కెరమెరి, అక్టోబర్ 4 (జనంసాక్షి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి సాగు, రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా కెరమెరి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి సాగును గుర్తించి పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కెరమెరి మండలం లఖ్మాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 364 గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో ఈ చేను కోటా పరందోలి గ్రామానికి చెందిన రంగూ టోగ్రే కి సంబంధించినదిగా పోలీసులు గుర్తించారు. గంజాయి విత్తనాలు ఎక్కడి నుంచి తెచ్చారు, ఈ అక్రమ సాగు వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న మొక్కలను చట్టపరంగా సీజ్ చేసి పంచనామా నిర్వహించారు. నిందితుడిపై ఎన్డిపిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కెరమెరి ఎస్ఐ రాజు తెలిపారు.

గంజాయి సాగు, నిల్వ, రవాణా, విక్రయం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఎక్కడైనా అక్రమ సాగు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కెరమెరి ఎస్ఐ రాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# మూడు దశాబ్దాల తర్వాత ఒక్కటైన బాల్యమిత్రులు

**మరిపెడ అక్టోబర్ 4(జనం సాక్షి):** చిన్ననాటి స్నేహాలు కాలం గడిచినా చెరిగిపోవని నిరూపిస్తూ.. మూడు దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆత్మీయ సమ్మేళనంతో సందడి చేశారు. మరిపెడ మండలం ఎల్లంపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో 1994–95లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 31 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణం బాల్య జ్ఞాపకాలతో సందడిగా మారింది. ఏళ్ల తరబడి ఎక్కడెక్కడో స్థిరపడిన బాల్యమిత్రులు ఒకే వేదికపై కలుసుకోవడంతో పాత జ్ఞాపకాలు ఒక్కసారిగా కళ్లముందు కదలాడాయి. అప్పటి ఆటలు, అల్లరి, తరగతి గదిలోని సరదా సంఘటనలను గుర్తుచేసుకుంటూ నవ్వుకున్నారు. ఇన్నేళ్ల తర్వాత కలుసుకున్న ఆనందంలో పలువురు భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు. ఒకరినొకరు మిగతా 7లో..

# అడవిలో పుట్టిన ఎర్ర సూరీడు

- నిజాం గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆదిలాబాద్ పులి!
- 'జల్-జంగల్-జమీన్' అనే పొలికేకతో దండుకట్టి పోరుబాట సాగించిన ఆదివాసీ విప్లవ వీరుడు - 85 ఏళ్ల తర్వాత నెరవేరిందా భీం కల?
- కొమురం భీమ్ చరిత్రపై జనంసాక్షి ప్రత్యేక కథనం...

కెరమెరి అక్టోబర్ 4 (జనంసాక్షి) : ఎక్కడ పీడన ఉంటుందో అక్కడే స్వేచ్ఛ కోసం గొంతుక లేస్తుంది, ఎక్కడ అణిచివేత ఉంటుందో అక్కడే తిరుగుబాటు మొదలవుతుంది. ఆ మాటకు నిలువెత్తు నిదర్శనమే కొమురం భీం..



వార్త మెయిన్ 7లో

# నూతన ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్



**కాళేశ్వరం , అక్టోబర్ 4 , ( జనం సాక్షి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన సురేశ్ ను కాళేశ్వరం గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాళేశ్వరం గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే అంశాలపై మర్యాదపూర్వకంగా చర్చించారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సురేశ్ కు వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మరింత చేరువగా సేవలందించాలని ఆకాంక్షించారు.

# ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ కూటమిని గెలిపించండి

## కోరిమి రాజ్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఈ నెల 9న జరిగే ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ కూటమిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి డిపోలో రీజనల్ కార్యదర్శి రాజన్నతో కలిసి కార్మికులను కలిసి ప్రచారం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, డ్రైవర్లు, కండక్టర్ల సంక్షేమం, పెండింగ్ బకాయిల సాధన, 2025 వేతన సవరణ, గ్యారేజ్ హక్కులు, మహిళా కండక్టర్లకు చైల్డ్ కేర్ సెలవులు సాధిస్తామన్నారు. ఈ ఎన్నికలు కార్మికుల జీవన్మరణ సమస్య అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నేతలు మోటపలుకుల రమేష్, క్యాత రాజు సతీష్, సుధాకర్ రెడ్డి, సీపీఐ నేతలు ప్రవీణ్, జ్యోతి శ్రీకాంత్, జోసెఫ్, కోలా శ్యామ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ పదవికి ఈనెల 12న దరఖాస్తుల స్వీకరణ

## డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ పదవికి అర్హులైన ఓబీసీ నాయకుల నుంచి ఈనెల 12న దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయగల సామర్థ్యం ఉన్న నాయకులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శీను, నాయకులు లక్ష్మి, వెంకీ యాదవ్, రామినేని రవీందర్, శీను, విజయ్, పృథ్వి, చల్ల రేణుక, సురేష్, అఖిల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ అగ్ని ప్రమాదంతో షాప్ దగ్ధం

## రూ.2.85 కోట్ల ఆస్తి నష్టం



**హనుమకొండ, ప్రతినిధి అక్టోబర్ 4 (జనం సాక్షి ) :** హనుమకొండలోని ఓ షాప్‌లో అగ్ని ప్రమాదం సంభవించి భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. ఈ ఘటనలో సుమారు రూ. 2,85,00,000/- విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. బాధితుడి వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 24న రాత్రి షాప్‌ను మూసివేసి ఇంటికి వెళ్లగా, సెప్టెంబర్ 25వ తేదీ తెల్లవారుజామున సుమారు 2:40 గంటల సమయంలో షాప్‌లో అగ్ని ప్రమాదం జరిగినట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే అక్కడికి వెళ్లి చూడగా షాప్‌లో ఉన్న ఎలక్ట్రికల్ సామాను, ప్లంబింగ్ సామాను, టైల్స్, హార్డ్‌వేర్, పెయింట్, లైట్స్, ట్యూబ్స్, పీవీసీ సామాను, మెషిన్లు, ఫర్నిచర్ తదితర సామగ్రి పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. ఈ ఘటనలో భారీగా నష్టం వాటిల్లడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. అగ్ని ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారించి, నష్టానికి సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలించాలని కోరారు. ప్రభుత్వం ఆదుకోవాలిఅగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన తమను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని బాధితులు కోరారు. సంబంధిత అధికారులు వెంటనే షాప్‌ను పరిశీలించి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వ పరంగా అందే సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అగ్ని ప్రమాదానికి గల అసలు కారణాలను గుర్తించి, బాధ్యులు ఎవరైనా ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనకు సంబంధించిన విషయాలను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించి భరోసా కల్పించారు

# ఎంఎస్ఎఫ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## ఈ నెల 06 న ఓయూలో ఎం ఎస్ ఎఫ్ ప్రతినిధుల జాతీయ సదస్సు



**ఆత్మకూర్, (దామెర) అక్టోబర్ 4 (జనం సాక్షి):** దామెర మండలం ఒగ్లాపూర్ ఎస్ బి ఐ టి లో ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు దామెర మండల ఇంచార్జ్ ఆరేపల్లి పవన్ మాదిగ, దామెర మండల కో ఇన్చార్జ్ గోవిందు రవికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ లు ఎం ఎస్ ఎఫ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. విద్యార్థిని, విద్యార్థులు పెద్దఎత్తున ప్రతి గ్రామం నుండి భారీగా తరాలి రావాలని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు దామెర మండల ఇంచార్జ్ఆరేపల్లె పవన్ మాదిగ హాజరై మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అనుబంధంగా ఎమ్మెస్ ఎఫ్ అనేక పోరాటాలు చేపట్టి జాతికి శక్తిగా నిలిచిందని అన్నారు. దేశంలో సుదీర్ఘ కాలంగా సామాజిక విద్యార్థి సంఘంగా నిలిచిన చరిత్ర ఒక్క ఎం ఎస్ ఎఫ్ కు మాత్రమే దక్కుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం ద్వారా గత విద్యా సంవత్సరం ఈ విద్యా సంవత్సరం మాదిగ విద్యార్థులకు గణనీయమైన అవకాశాలు దక్కాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు పొందిన మాదిగ విద్యార్థులంతా జాతి భవిష్యతు కోసం ఎం ఎస్ ఎఫ్ లో చేరి పోరాటం చేయాలని అన్నారు. అలాగే విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల మాదిగలతో పాటు అన్ని వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కూడా ఎం ఎస్ ఎఫ్ భవిష్యత్తులో పోరాటం చేసి అన్ని వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. అందుకోసమే అక్టోబర్ 6 న ఓయూలో ఎమ్మెస్ ఎఫ్ ప్రతినిధుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. గ్రామాల విద్యార్థినీ, విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెస్ ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సుకు వచ్చే ప్రతి ఒక్కరు సమయపాలన డ్రెస్ కోడ్ తప్పనిసరి పాటించాలని వారు అన్నారు. ఈ సమావేశం లో జిల్లెల్ల మురళి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శిగోవిందు రవికుమార్ మాదిగ, దామెర మండల కో ఇన్చార్జిలు చిలువేరు శంకర్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడుసురేష్ మాదిగ, రాజు మాదిగ, శ్రీను మాదిగ, వెంకటేష్ మాదిగ, జ్ఞానేశ్వర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో ఎన్‌యూజే--ఐ యూనియన్ కౌన్సిల్ సమావేశం




## తెలంగాణ నుంచి టీఎస్‌జేయూ ప్రతినిధుల హాజరు

## మంత్రి భూపేంద్రసింగ్‌కు ఘన సన్మానం

**బచ్చన్నపేట అక్టోబరు 4 ( జనం సాక్షి):** నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) (ఎన్‌యూజే--ఐ) ఆధ్వర్యంలో అయోధ్యలో అక్టోబర్ 4, 5 తేదీల్లో నిర్వహిస్తున్న యూనియన్ కౌన్సిల్ సభ్యుల సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) ప్రతినిధులు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సమావేశంలో పాత్రికేయుల సమస్యలు, జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. తెలంగాణ నుంచి టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ తోకల , ఉపాధ్యక్షురాలు పోచంపల్లి రజితశ్రీనివాస్,గౌరవ సలహాదారు సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ పటేల్,సూదుల వెంకటరమణ పటేల్ సమావేశానికి హాజరయ్యారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి చౌదరి భూపేంద్ర సింగ్ హాజరై ప్రసంగించారు. పాత్రికేయుల పాత్ర, ప్రజాస్వామ్యంలో మీడియా ప్రాధాన్యం, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన మాట్లాడినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి చౌదరి భూపేంద్ర సింగ్‌ను ఘనంగా సన్మానించారు. తెలంగాణ నుంచి హాజరైన టీఎస్‌జేయూ ప్రతినిధులు జాతీయ స్థాయి సమావేశంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించినట్లు తెలిపారు.

# ఎయిర్‌పోర్టుకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

### కురుమ సంఘం మానుకోట జిల్లా అధ్యక్షుడు చీర అశోక్

**గూడూరు,అక్టోబర్04(జనంసాక్షి):**మామునూరు(వరంగల్) ఎయిర్‌పోర్టుకు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని కురుమ సంఘం మానుకోట జిల్లా అధ్యక్షుడు చీర అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం గూడూరు మండల కేంద్రంలో కురుమ సంఘం మండల అధ్యక్షులు మండల ఉపేందర్ ఆధ్వర్యంలో అన్ని సామాజిక వర్గాలతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా చీర అశోక్ హాజరై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మామునూరు ఎయిర్ పోర్ట్ కు తెలంగాణ సాయుధ రైతంగా పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరును పెట్టాలని,తెలంగాణ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్మరణీయమని ఆయన అన్నారు.భూమి,భుక్తి, విముక్తి కోసం పోరాడిన కొమురయ్య స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.మామునూరు ఎయిర్‌పోర్టుకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టడం



ద్వారా ఆయన త్యాగానికి సముచిత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోని దొడ్డి కొమురయ్య పేరును పెట్టాలని చీర అశోక్ ప్రభుత్వాన్ని కోరారు.ఈసమావేశంలో విగ్రహ కమిటీ అధ్యక్షుడు కుండే కిషన్, గ్రామ అధ్యక్షుడు కోరే కుమారస్వామి,చిట్టే వెంకన్న,మండల మల్లేష్ పోతరాజు రవి కుర్మ,ఏరా ముత్తయ్య,బండి వెంకన్న, జుకంటి కుమారస్వామి, మధుగిరి బిక్షపతి, కెంచ మొగిలి, చీర మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళను సద్వినియోగం చేసుకోండి

### ఎంపీడీవో అజ్మీరా వసంత్ రామ్

**టేకుమట్ల అక్టోబర్ 04 జనంసాక్షి ::**భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టేకుమట్ల మండల గ్రామీణ ప్రాంతాల కు చెందిన నిరుద్యోగ యువతి యువకులకు ఈనెల 09వ తేదీ పుష్ప గార్డెన్ భూపాలపల్లి లో ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని మండల ఎంపీడీవో అజ్మీర వసంత్ రామ్ ప్రకటనలో పేర్కొన్నారు మండలంలోని నిరుద్యోగ యువతకు వారి నైపుణ్యాలను ప్రోత్సహించడం ఆర్థిక స్వావలంబన దిశగా వారిని ముందుకు నడిపించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని యువత కలలకు ఉద్యోగమే తొలి అడుగు అని అన్నారు ఉద్యోగం లేక నిరుద్యోగులుగా ఉన్న యువత 10 నుండి పీజీ వరకు ఐటిఐ నుండి బీటెక్ ఎంటెక్ వరకు చదువుకున్న నిరుద్యోగులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని 300 కి పైగా కంపెనీల భాగస్వామ్యం ఉందని ఆయా కంపెనీలో నిరుద్యోగుల అర్హతకు తగ్గట్టు ఎంపిక విధానం జరుగుతుందని అర్హత కలిగిన అభ్యర్థులకు జాబ్ మేళా ప్రాంగణంలోనే ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించి అక్కడే నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు ఈ జాబ్ మేళా కు వచ్చే నిరుద్యోగులకు ఉచిత రవాణా,భోజన సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందని పంచాయతీ



కార్యదర్శులు సర్పంచులు గ్రామంలోని నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉండి సహకరించాలని కోరారు అర్హత కలిగిన నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు జాబ్ మేళా మండల స్థాయి కమిటీ సభ్యులుగా ఎంపీడీవో తహసిల్దార్ ఎస్ఐ ఎలక్ట్రిసిటీ ఏఈ వ్యవసాయ అధికారి వీరిని మండల కమిటీ సభ్యులుగా ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వసంత రామ్ తెలిపారు.

# కాల్ నాయక్ తండాలో కాలిపోయిన విద్యుత్ మినీ ట్రాన్స్ ఫార్మర్

### 15 రోజులుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం

### పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

**చెన్నారావుపేట, అక్టోబర్ 4 ( జనం సాక్షి):** విద్యుత్ మినీ ట్రాన్స్ ఫార్మర్ (డిటిఆర్) కాలిపోయి గత 15 రోజులుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్న సంఘటన మండలంలోని కాల్ నాయక్ తండా గ్రామంలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. కాల్ నాయక్ తండ గ్రామంలో నాలుగు మినీ ట్రాన్స్ ఫార్మర్( డిటిఆర్ )లు ఉన్నాయి. అందులో ఒక మినీ ట్రాన్స్ ఫార్మర్ (డిటిఆర్ ) కాలిపోయి 15 రోజులు అవుతుంది. విద్యుత్ సరఫరా లేకపోవడం మూలంగా మిగతా మూడు మినీ ట్రాన్స్ ఫార్మర్ ల ద్వారా విద్యుత్ ను సరఫరా చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దీని మూలంగా మూడు ట్రాన్స్ ఫార్మర్ల పై అధికలోడు పడడం మూలంగా తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రాత్రి అయిందంటే విద్యుత్ ఉండడం లేదని అంధకారంలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని కాల్ నాయక్ తండవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ లైన్మెన్ రామచంద్రుకు తెలిపిన పట్టించుకోవడంలేదని విద్యుత్ ఏఈ సంపత్ కు విషయం తెలిపానని తన చేతిలో ఏమీ లేదని సమాధానం చెబుతున్నాడని తండావాసులు తెలిపారు. విద్యుత్ ఏఈ సంపత్ కు సమాచారం అందిస్తే పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఫోన్ చేసినా స్పందించడం లేదని ఆందోళన చెందుతున్నారు.వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి కాలిపోయిన విద్యుత్ మినీ ట్రాన్స్ ఫార్మర్ కు మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని గ్రామ వార్డు సభ్యులు భూక్య శ్రీను,



బానోతు లలిత, తండావాసులు బానోతు రమేష్, గుగులోతు నరేష్ , బానోతు దేవేందర్, భూక్య బాలాజీ, బంగ్య, బానోతు సాంబయ్య, గుగులోతు విజేందర్, తదితరులు కోరుతున్నారు.

# రంగసాయిపేటలో దసరా ఉత్సవ సమితి సమావేశం

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 04 ( జనం సాక్షి)**రంగసాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో రావణువద కార్యక్రమాన్ని నిర్వహించడానికి అందుకు తగిన ఏర్పాట్లు, పనులను చేయడానికి శ్రీకారం చుట్టామని రంగసాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అన్నారు. ఆదివారం కాంక్ష కన్వెన్షన్ నందు దసరా ఉత్సవ సమితి సమావేశము అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన విజయదశమి పండుగ సందర్భంగా రంగసాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో రావణవద కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఇందుకు సంబంధించిన వినతి పత్రాలను ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిసి సమర్పిస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ ఈ రావణువద కార్యక్రమ నిర్వహణలో పుర ప్రముఖులంతా తమ సలహాలు, సూచనలు అందించి విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో ఉత్సవ సమితి ముఖ్య సలహాదారులు ముత్తినేని రామమూర్తి, మండల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు



పరికిపండ్ల రాజేశ్వర్ రావు, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, వలుపదాసు రాజశేఖర్, కోశాధికారి కొక్కొండ భాస్కర్, కార్యనిర్వాహక కార్యదర్శులు పాకాల మనోహర్, బక్కి వంశీ, పస్తం బిక్షపతి, కార్యదర్శులు కేంచ రమేష్, బజ్జూరి వీరేశం, కన్నెబోయిన కుమార్, కార్యవర్గ సభ్యులు పాకాల రాజేందర్, గుండు నవీన్ కుమార్, కత్తెరపల్లి వేణు, దేవునూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన వరంగల్ వాసులు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 04 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని తూర్పు నియోజకవర్గానికి చెందిన వల్లం రమేష్ తో పాటు, భూపాలపల్లి కి చెందిన తిరుపతి ఆదివారం ఖమ్మం లో గిలిగింతలు ఫేస్బుక్ గ్రూప్ కి చెందిన వారు తల సేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. గిలిగింతలు ఫేస్బుక్ గ్రూపులో సభ్యులుగా ఉండడమే కాకుండా స్వచ్ఛందంగా తాము రక్తదానం చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డి, నవనీత్, శ్రీహరి, శివ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ మంచినీటి బావి పై కమ్ముకున్న చెట్ల తొలగింపు

### 'జనం సాక్షి' కథనానికి స్పందన



**చెన్నారావుపేట, అక్టోబర్ 4 ( జనం సాక్షి):** గ్రామపంచాయతీ మంచినీటి బావి పై కమ్ముకున్న చెట్లను చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి తొలగింపజేశారు. 'జనం సాక్షి' దినపత్రికలో ఆదివారం గ్రామపంచాయతీ మంచినీటి బావి పై కమ్ముకున్న చెట్లను తొలగించరూ...! అని వచ్చిన కథనానికి ఆమె వెంటనే స్పందించారు. ఆదివారం గ్రామపంచాయతీ సిబ్బందితో చెన్నారావుపేట– నెక్కొండ ప్రధాన రహదారి పక్కన ఉన్న గ్రామ పంచాయతీకి సంబంధించిన మంచినీటి బావి చుట్టూ ఏపుగా పెరిగి కమ్ముకున్న చెట్లను తొలగించినట్లు తెలిపారు . అంతేకాక మంచినీటి బావిలో పడ్డ చెట్ల ఆకులను శుభ్రం చేయించినట్లు పేర్కొన్నారు. అలాగే మంచినీటి బావిలోని స్వచ్ఛమైన త్రాగు నీటిని నల్లాల ద్వారా సరఫరా చేస్తామని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం!

### వంతెనపై నడిరోడ్డులో నోరు తెరిచిన మృత్యు గుంత



**దేవరుప్పుల, అక్టోబర్ 04 (జనం సాక్షి)**దేవరుప్పుల మండల కేంద్రంలోని వాగుపై ఉన్న భారీ వంతెనపై ఏర్పడిన గుంత వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వంతెన మొదటి భాగంలో ఏర్పడిన ఈ గుంతకు నెలలు గడుస్తున్నా శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై స్థానికులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజూ ఈ వంతెనపై నుంచి వందలాది ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గుంతను తప్పించుకునే క్రమంలో వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో గుంత సరిగా కనిపించకపోవడంతో ప్రమాద ముప్పు మరింత ఎక్కువగా ఉందని చెబుతున్నారు.ప్రజల రాకపోకలకు కీలకమైన వంతెనపై ఇంతకాలంగా సమస్య ఉన్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేయడం కాకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి వంతెనను పరిశీలించి గుంతను పూడ్చుడంతో పాటు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్




జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో 20వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలను డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ జెండా ఊపి ప్రారంభించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సమ్మయ్య ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ యువ క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, పట్టుదలతో సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. మరిపెడ వాసి మృతి



మరిపెడ,అక్టోబర్4(జనంసాక్షి) అమెరికాలో ని సెయింట్ లూయిస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడకు చెందిన దారం సుప్రజ మృతి చెందారు. సెయింట్ లూయిస్‌లో రెస్టారెంట్ నిర్వహిస్తున్న ఆమె, రాత్రి రెస్టారెంట్ మూసివేసి స్నేహితురాలితో కారులో ఇంటికి బయలుదేరారగా కొద్దిసేపటికే కారును ట్రక్ ఢీకొనడంతో సుప్రజ అక్కడికక్కడే మృతి చెందగా, స్నేహితురాలికి తీవ్ర గాయాలయ్యాయి.సుప్రజకు భర్త, కుమారుడు ఉన్నారు.

## కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి

### రవి పటేల్ పిలుపు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం కత్తెర గుర్తుకు ఓటేయాలని టీఆర్బీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ కోరారు. ఆదివారం భూపాలపల్లి డిపోలో బిడబ్ల్యుయు–టీఆర్బీ అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. గెలిచిన ఆరు నెలల్లోనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, రిమూవల్ పదాన్ని తొలగిస్తామని, వన్ ప్లస్ వన్ ప్రమోషన్, రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్మికులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ప్రణయ్ రాజ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు



పాలకుర్తి అక్టోబర్ 03 (జనంసాక్షి) బొడ్డెమ్మ పండగను పురస్కరించుకొని మండల కేంద్రంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొడ్డెమ్మ తల్లి వేడుకలను మూడవరోజు శనివారం ఆడపడుచులు. చిన్నారులు బొడ్డెమ్మ పాటలు పాడుకుంటూ. కోలాటాలు నృత్యాలు చేసుకుంటూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. బొడ్డెమ్మ బొడ్డెమ్మ కోల్, బంగారు బొడ్డెమ్మ కోల్, అంటూ ఉయ్యాల పాటలు పాడుకుంటూ చిన్నారులు ఆడపడుచులు ఆనందోత్సవాల మధ్య నిర్వహించిన బొడ్డెమ్మ వేడుకలు పలువురిని అబ్బురపరిచాయి.

## కక్షపూరితంగా,నిర్లక్ష్యం చేస్తూ వ్యాపారస్తులను ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### కోర్టు తీర్పును వక్రీకరిస్తూ ఉద్దేశపూర్వకంగా కక్ష పూరితంగా రోడ్డు పనులను నిలిపివేస్తున్నారు



నర్సంపేట అక్టోబర్ 4 (జనం సాక్షి) నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు వ్యాపారస్తులు ఇంటి యజమానులకు ఉన్న హక్కులను కోర్టు తీర్పు స్పష్టంగా నష్టపరిహారం చెల్లించాలి అని చెప్పినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు పాలకులు. కోర్టు తీర్పు ప్రకారం షాపు యజమానులకు నష్టపరిహారం చెల్లించి తక్షణమే రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణ. ఆధ్వర్యంలో రోడ్డు పనులు పరిశీలన – వ్యాపారులతో ముఖాముఖి వారి సమస్యలను తెలుసుకున్నట్లు ఆయన పేర్కొన్నారుఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర రైతు మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి . కాంట్రాక్టర్ గా మాదన్నపేట రోడ్డు విస్తరణ పనులను తన ఏజెన్సీకి దక్కించుకొని 9 నెలలుగా పనులను సాగదీస్తూ నత్తనడకన పనులు చేస్తున్నారు దీనితో ప్రయాణికులు వ్యాపారస్తులు తీవ్రంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఆయన పేర్కొన్నారురోడ్డు వెడల్పులో నష్టపోతున్నా కొందరు షాపు యజమానులు కోర్టుకు వెళ్లారు. వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చింది. తెలిపారు కోర్టు తీర్పును వక్రీకరిస్తూ కక్షపూరితంగా మీరు కోర్టుకు వెళ్లారు కనుకనే ఈ పనులను చేయడం లేదు అంటూ బహిరంగంగా షాపు యజమానులను బెదిరింపులకు గురి చేస్తున్నారని వారు పేర్కొన్నారు ఈ రకమైన కక్షపూరిత ధోరణితో రోడ్డు పనులను నిలిపివేయడం తగదు అని బిఆర్ఎస్ పార్టీ హెచ్చరిస్తుంది. తక్షణమే రోడ్డు పనులను పూర్తి చేసి దసరా పండుగకు ఆడపడుచులకు వ్యాపారస్తులకు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలి అని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆందోళన చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో , జిల్లా నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, డివిజన్ కో ఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు. డివిజన్ నాయకులు లెక్కల విద్యా సాగర్ రెడ్డి, గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వేనుముద్దుల శ్రీధర్ రెడ్డి .కౌన్సిలర్లు బానోతు నవీన్ నాయక్,బుస శిరీష రాజు, మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ. దాసరి నరసింహారెడ్డి. యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ల పెల్లి రాంప్రసాద్ ,వార్డు అధ్యక్షులు కడారి కుమారస్వామి. బీరం నాగిరెడ్డి .మంద ప్రసాద్ . పైసా ప్రవీణ్. పెండెం వెంకటేశ్వర్లు .సంపంగి సాలయ్య. కందికొండ శ్రీను. గాలి శ్రీను. పూర్ణచందర్. హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ. సీనియర్ నాయకులు మద్దెల సాంబయ్య., వెల్దండి స్వరూప. వడ్లకొండ స్వరూప. వాసం నాగరాజు. తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల హక్కుల కోసం ఎర్రజెండా బాటలో నడవాలి-బస్సు గుర్తును గెలిపించాలి

### తమ్మెర విశ్వేశ్వరరావు సిపిఐ కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు



తొర్రూరు, అక్టోబర్ 04 (జనం సాక్షి):టీజీఎస్ఆర్టీసీలో ఈ నెల 9న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో తొర్రూరు డిపో వద్ద ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ)కు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మెర విశ్వేశ్వరరావు సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు మాట్లాడుతూ ఈ ఎన్నికలు కేవలం ఒక యూనియన్‌ను ఎన్నుకునే ఎన్నికలు కాదని, ఆర్టీసీ కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం, ప్రజా రవాణా పరిరక్షణకు సంబంధించిన పోరాటంలో ఒక కీలక మలుపు అని పేర్కొన్నారు. దశాబ్దాలుగా కార్మిక వర్గ హక్కుల కోసం రాజీలేని పోరాటం సాగిస్తున్న ఏఐటీయూసీకి ఆర్టీసీ కార్మికులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్మికుడి చెమటతో నడిచే ఆర్టీసీ ని ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, కార్మిక వ్యతిరేక విధానాలకు బలి చేయకూడదని వారు అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే సంఘటిత శక్తి అవసరమని, యాజమాన్యాల ఒత్తిళ్లకు లొంగకుండా కార్మికుల హక్కుల కోసం పోరాడే బలమైన యూనియన్ అవసరమని పేర్కొన్నారు. కార్మికుడికి హక్కులు భిక్ష కాదని, పోరాడి సాధించుకున్న హక్కులు అనే ఎర్రజెండా ఉద్యమ స్ఫూర్తితో ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజల రవాణా హక్కును, ఆర్టీసీ సంస్థను, కార్మికుల జీవనోపాధిని కాపాడేందుకు పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ఎర్రజెండా బలపడితేనే కార్మికుడి గొంతు బలపడుతుందని, కార్మికుడి ఓటు కార్మికుడి భవిష్యత్తుకు ఆయుధం అని నినదిస్తూ, ఈ నెల 9న ప్రతి ఆర్టీసీ కార్మికుడు బస్సు గుర్తుపై ఓటు వేసి ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్‌ను ఘనవిజయం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమా బిక్షపతి,సిపిఐ తొర్రూర్ మండల కార్యదర్శి బందు మహేందర్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు ఘనపురం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శరీర దానం వైద్య విద్యకు ఉపయోగం- సంస్మరణ సభ




ఆత్మకూర్, అక్టోబర్ 4 (జనం సాక్షి): హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండలం, కటాక్ష పూర్ గ్రామవాసి వల్లెపు కోమల (69) తేదీ 29/9/2026 రోజున అనారోగ్యంతో మరణించగా , వారి భర్త ఎం సి పి ఐ (యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఉపేందర్ రెడ్డి కుమారులు గోపాల్ రెడ్డి జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారముతో సమాజహితం కోసం" తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో " అదే రోజు నేత్ర ,శరీర దానం చేయనైనది. వారి నేత్రదానముతో ఇద్దరి అందులకు చూపునిచ్చిన వారైనారు. దేహ దానముతో వైద్య విద్య బోధనకు ఉపయోగపడినారు. ఆదివారం రోజు న,వారి ఇంటి యందు ఎం సి పి ఐ(యు) హ నుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించి, నేత్ర దేహ దాత కు నివాళులర్పించి, సభికులతో మౌనం పాటించి, జోహార్లు అర్పించ నైనది,కుటుంబ సభ్యులకు శాలువాతో సత్కరించి అభినందన పత్రం ఇవ్వనైనది.వచ్చిన బంధుమిత్రులకు నేత్ర శరీర అవయవ దానం పై అవగాహన కల్పించడమైనది.అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతు... మరణానంతరం నేత్ర దానం చేస్తే ఇద్దరి అందులకు చూపునివ్వడం మరియు నేత్ర వైద్య విద్యకు తోడ్పడిన వారం అయితామని, దేహదానం భావి వైద్యులకు వైద్య విద్య బోధనకు ఉపయోగపడతామని అన్నారు, అవయవ దానం మహాదానం, ఇది అందరి సామాజిక బాధ్యత అని వివరించారు. వివరాలకు 8790538706,9490133650 సెల్ నంబర్స్ ను సంప్రదించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హంస రెడ్డి,నీల రవీందర్, చంద్రయ్య రమేష్ మల్లారెడ్డి బంధుమిత్రులూ పాల్గొన్నారు.తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు కొన్ రెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు కడారి శ్రీనివాస్, కొమ్ముల సురేందర్ ,విజయ కుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంఆర్పీఎస్ మండల ఇన్చార్జిగా జిల్లేల్ల నాగారాజు

### భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి మాడిపెల్లి శ్యాంబాబు

**మహదేవపూర్: అక్టోబర్ 4 (జనంసాక్షి ):** ఎంఆర్పిఎస్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ అధ్వర్యంలో మహదేవపూర్ మండల ఎం ఆర్పీఎస్ ఇన్చార్జి గా జిల్లేల్ల నాగారాజు మాదిగ ను నియమించడం జరిగిందని తమప్రకటనలో పేర్కొన్నారు.హైదరాబాద్ లో ఈ నేల 6న జరిగే విద్యార్థి జాతీయ మహాసభకు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎం ఆర్పీఎస్ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ పిలునియండం జరిగిందని మండల ఇన్చార్జి నాగారాజు అన్నారు.ఆదివారం ఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జి నాగారాజు మాట్లాడుతూ. మండల ఇన్చార్జి గా నియమించిన సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ బాబు రాష్ట్ర నాయకులు అంబాలచంద్రమొగిళి. మండల నాయకులు ఆయిల్ల సమ్మయ్య,తూటిచర్ల దుర్గయ్య.ఎంఎస్పీ మండల అధ్యక్షులు అత్కూరి సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి లింగాల నిఖీల్ లకు ప్రత్యేక క్రృతజ్ఞతలు తేలిపారు.ఆనతరం. ఆయన మాట్లాడుతూ. మాదిగల హక్కుల సాధన కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎంఆర్పిఎస్ , మాదిగ స్టూడెంట్ పవర్ ఎం ఎస్పి, ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామనిమాదిగల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మాదిగల సమస్యల పరిష్కారం కోసం ఎంఆర్పిఎస్,ఎం ఎస్పీ, ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. మాదిగ యువత విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. మాదిగల హక్కుల కోసం జరిగే ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిలేల్ల నాగారాజు కోరారు.



# పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అందజేసిన ఆలయ సిబ్బంది

### అభినందించిన ఎస్సై సురేష్

**కాళేశ్వరం, అక్టోబర్ 4, ( జనం సాక్షి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ఆలయ ప్రాంగణంలోని ఈఓ కార్యాలయం వద్ద ఉత్తరప్రదేశ్ కి చెందిన కూలీ సుందర్ తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఆలయంలో విధులు నిర్వహిస్తున్న తూనూరి సంతోష్‌కు ఆ సెల్‌ఫోన్ లభించడంతో దానిని భద్రంగా కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు ఫోన్ యజమాని సుందర్‌ను గుర్తించి ఎస్సై ఇష్టబోయిన సురేష్ చేతుల మీదుగా బాధితుడికి సెల్‌ఫోన్‌ను అందజేశారు. దొరికిన ఫోన్‌ను సొంతదారుడికి చేర్చేలా నిజాయితీ, మానవత్వం చాటిన తూనూరి సంతోష్, కనుకుల పవన్ ను ఎస్సై సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# గర్మిలపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పెర్కారీ నరసింహారావు యూత్ అధ్యక్షుడిగా యాళ్ల కార్తీక్

**టేకుమట్ల అక్టోబర్ 04 జనంసాక్షి ::** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో ని గర్మిళ్లపల్లి గ్రామంలో , భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు టేకుమట్ల మండలంలోని గర్మిలపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా పేర్కారి నర్సింహారావు ను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదే విధంగా ఉపాధ్యక్షులు గా నల్లబెల్లి అన్నయ్య సోరుపాక సధానందం లను ప్రధాన కార్యదర్శులు గా లైశెట్టి కుమార్ దాసారపు రాజేందర్ లను కోశాధికారి గా నల్లబెల్లి రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అని వారు తెలియజేశారు అదే విధంగా గ్రామ బీఆర్ఎస్ పార్టీ యూత్ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. యూత్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా యాల్ల కార్తిక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదే విధంగా ఉపాధ్యక్షులుగా బోయిని సందీప్ యాల్ల సాయి ప్రధాన కార్యదర్శి గా మద్దెల సిద్దూ కోశాధికారి గా ఈర్ల విష్ణు ప్రచార కార్యదర్శి గా బుర్ర రాజ్ కుమార్ ముఖ్య సలహాదరులు గా కందుల నవీన్, యాల్ల కోటి, తాడవేణి సన్నీ, తాడవేణి విజయ్, యాళ్ల శివ, తెలుకుంట్ల రంజిత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని వారు అన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ పార్టీ అధ్యక్షుడు పేర్కారి నర్సింహారావు, యూత్ కమిటీ అధ్యక్షుడు యాల్ల కార్తిక్ మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకుంటూ గ్రామంలో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన అధ్యక్షులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల ముఖ్య నాయకులు బందెల నరేష్, పింగిలి వెంకటేశ్వర రెడ్డి, కొండ్ర ఓదెలు, నేరెళ్ల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్ల కోటి, గువ్వాడి లక్ష్మణ్, గజ్జి రమేష్, అనవేన. రమేష్, మారం లింగా రెడ్డి,టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, పిట్టల వీరాస్వామి,పొన్నం చెంద్రయ్య, యూత్ మండల అధ్యక్షులు ఎండీ అక్రమ్, నరేష్,స్థానిక మాజీ సర్పంచ్ నల్లబెల్లి రవీందర్, ముఖ్య నాయకులు శ్రీధర్ రెడ్డి,దసారపు. శ్రీనివాస్, సలిగంటి సంపత్,బొజ్జపెల్లి ప్రభాకర్,మక్కపెల్లి సదయ్య, దొడ్ల జగదీశ్, రవి, సమ్మయ్య, దాసారపు మొగిలి, మొగిలి కుమార్, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# వంజర్ – వానల్‌పాడు రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

### : గొల్లమడ సూర్యకాంతరావు డిమాండ్

**కుంటాల,అక్టోబర్ 04(జనం సాక్షి):**వంజర్ – వానల్పాడ్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని ఉమ్మడి కుంటల మండల సీనియర్ నాయకులు గొల్లమడ మాక్లూరు సూర్యకాంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కుంటాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తన ఆమరణ నిరాహార దీక్షతో నాబార్డు నిధులతో నిర్మించిన ఈ రోడ్డు, ప్రస్తుతం నిర్వహణ కరువై అధ్వానంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దారి గుండా వెళ్లే పాఠశాల విద్యార్థులు, వృద్ధులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని, అడెల్లి పోచమ్మ ఆలయ భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్‌కు అనుగుణంగా దీనిని డబుల్ రోడ్డుగా మార్చాలని కోరారు. ప్రజాప్రతినిధులు స్పందించి నిధులు మంజూరు చేయించాలని, వారం రోజుల్లో పనులు ప్రారంభించకపోతే నర్సాపూర్,సారంగాపూర్, కుంటాల మండలాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.





# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే



**టేకుమట్ల అక్టోబర్ 04 జనంసాక్షి ::** టేకుమట్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొలుగూరి అనిల్ తల్లి ఇటీవల మరణించగా ఈరోజు వారి దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మృతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతురాలు కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దు అని మృతురాలి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణా రెడ్డి మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ జిల్లా మండల నాయకులు వైనాల రవీందర్ పెరుమాళ్ళ మొగిలి కొయ్యల చిరంజీవి బండ రగోత్తం తోట సాగర్ కోరె చందు మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఉప సర్పంచ్లు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి బైక్ ర్యాలీ

### భారీగా తరలిరావాలి : గోగర్ల రాజయ్య పిలుపు




**కెరమెరి, అక్టోబర్ 4 (జనంసాక్షి)**ఓటు చోరీ, ప్రక్రియకు వ్యతిరేకంగా అక్టోబర్ 5, సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో చేపట్టనున్న భారీ బైక్ ర్యాలీకి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కేరమెరి మండల జనరల్ సెక్రటరీ గోగర్ల రాజయ్య పిలుపునిచ్చారు.ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ తో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి కార్యకర్త బాధ్యతగా పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ గుండి బాపురావు, రాథోడ్ విజేష్ నాయక్, మురళి, విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

# పెద్ది స్వప్నను కలిసిన బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటం వద్ద ఘన నివాళులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 4 ( జనం సాక్షి ):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి వరంగల్ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నను చెన్నారావుపేట బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం హనుమకొండలోని ఆమె నివాసంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకొని మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటం వద్ద పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఇటీవల దివంగత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ప్రజల అభిమాన నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతితో ఏర్పడిన విషాద పరిస్థితుల్లో పెద్ది స్వప్నను మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిమ్మరాయిని పహాడ్ గ్రామ సర్పంచ్ ధారావత్ రమేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రెడ్డిమాస్ కిషోర్, మాజీ గ్రామ అధ్యక్షులు నరిశెట్టి రాజు, నాయకులు మహమ్మద్ అప్సర్, చింతల రాములు, కొమ్ముల బాలజోజి, మంద వెంకన్న, గుగులోతు కిరణ్, మంద చిన్ను, సదిరం బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి 101భజనలతో భజన మాల



**కౌటాల అక్టోబర్ 04 జనం సాక్షి ::**అవతార మూర్తి భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి దివ్య అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్యాత్మిక విభాగం ఇచ్చిన పిలుపుమేరకు స్వామివారి 101వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ముత్తంపేట్ లో 101భజన లతో భజన మాల కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా ముత్యంపేట సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం9:30 గంటల నుండి మధ్యాహ్నము రెండున్నర గంటల వరకు భజన చేశారు.వివిధ గ్రామాల నుండి సత్య సాయి భక్తులు భజనలో పాల్గొన్నారు.భక్తి శ్రద్ధలతో మహిళలు భజన పాటలు పాడారు.ముత్తంపేట్ సత్య సాయి సమితి ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## విద్య, క్రీడారంగాలకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుంది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, అక్టోబర్ 04( జనం సాక్షి):**ప్రభుత్వం విద్య , క్రీడారంగాలకు ప్రత్యేక కృషి చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ ఉన్నత పాఠశాలలో సీసీసీఎల్ 3 క్రికెట్ క్రీడలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఎమ్మెల్యే మొదట బ్యాటింగ్ చేసి క్రీడాకారులను అబ్బురపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం చదువుతోపాటు క్రీడారంగంలో విద్యార్థులు గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగేలా కృషి చేస్తుందన్నారు. క్రీడాభివృద్ధి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి క్రీడాకారులకు సముచిత స్థానం కల్పిస్తానన్నారు. మండల కేంద్రంలో క్రీడల అభివృద్ధికి స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చల్లగరిగ గ్రామ సర్పంచ్ సిరిపెల్లి జంపయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దబ్బెట అనిల్, జిల్లా, మండల నాయకులు, పులి తిరుపతిరెడ్డి, దొడ్డి కిష్టయ్య, బుర్ర లక్ష్మణ్ , మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, గుంటుపల్లి నాగమల్లేశ్వరరావు, మాజీ ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డి

### రెడ్డి సంక్షేమ సంఘాల అభివృద్ధికి కృషి చేస్తా శ్రీనివాస్ రెడ్డి



**అక్టోబర్ 04(జనం సాక్షి) :**గోవిందరావుపేటరెడ్డి జాగృతి ములుగు జిల్లా అధ్యక్షుడిగా కొంపల్లి శ్రీనివాస్ రెడ్డినియమితులయ్యారు. ఆదివారం హైదరాబాదులో ఉప్పల్ బాగాయత్ ఆలివ్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బుట్టెం గారి మాధవ రెడ్డి రెడ్డి జాగృతి జాతీయ అధ్యక్షులు ఎడ్ల ఉప్పలరెడ్డి.చేతులమీదుగా ములుగు జిల్లా రెడ్డి జాగృతి అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల అధ్యక్షులు మహిళా అధ్యక్షురాలు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారుశ్రీనివాసరెడ్డి నియామకాన్ని హర్షిస్తూ దోస్తులు బంధుమిత్రులు రెడ్డి సంఘాల అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్నిక సంధర్భంగా తల్లులకు జేజేలు పలుకుతున్న ఆదివాసీలు

### ఆదివాసి దొర, పటేల్, ల ఎన్నిక

### సమ్మక్క సారక్క తల్లుల సాక్షిగా ఎన్నిక

### తల్లుల గద్దెల సమీపంలో మొక్కలు నాటిన దొర, పటేల్



**బయ్యారం అక్టోబర్ 4(జనంసాక్షి)**మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీ కొమరం భీమ్ కాలనీలో ఆదివాసి కమ్యూనిటీ ఆధ్వర్యంలో తరతరాలుగా వస్తున్న గ్రామ పెద్దల ఎంపిక కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.సమ్మక్క సారక్క తల్లుల గద్దెల దగ్గర అనాదిగా వస్తున్న సాంప్రదాయాన్ని పునరావృతం చేస్తూ గ్రామానికి దొర, పటేల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సమ్మక్క సారక్క తల్లుల సాక్షిగా గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో నూతన దొర గా మెస్సు రాజశేఖర్, పటేల్ గా పులుసం రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, గ్రామ పెద్దలుగా కొట్టెం పుల్లయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.అనంతరం దొర, పటేల్, పెద్దలు, ఆదివాసి కులదైవ మైన సమ్మక్క సారక్క తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని గ్రామంలోని ప్రజలను చల్లగా చూడాలని ప్రార్ధించారు. తల్లుల గద్దెల సమీపంలో మొక్కలను నాటారు.మొక్కలు ప్రకృతి దేవుళ్ళని , ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఒక మొక్కను నాటుకోవాలని కోరారు.మన సంస్కృతి సంప్రదాయాలను, పురాతన ఆచారాలను, కాపాడుకుంటూనే,వాటిని రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ కాలనీ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

## పరకాల పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడుగా వేముల ఆంజనేయులు ఎన్నిక

**పరకాల, అక్టోబర్ 4,(జనం సాక్షి):**పద్మశాలి భవన్ పరకాలలో ఆదివారం సర్వసభ్య సమావేశానికి పరకాల పట్టణ పద్మశాలి సేవా సంఘం మాజీ అధ్యక్షుడు బాసాని దయాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా డా పోతాని రాజేశ్వర్ ప్రసాద్ హాజరైనారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పరకాల పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా వేముల ఆంజనేయులు తన సమీప ప్రత్యర్థి నాగరాజు పై 8 ఓట్లు మెజారిటీ తో గెలుపొందారు. పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడిగా వేముల అంజనేయులు, ప్రధాన కార్యదర్శి గా చిలుకమారి మొగిలి ఎన్నికయ్యారు.అదేవిధంగా పద్మశాలి సంఘం పరకాల పట్టణ యువజన అధ్యక్షుడిగా దాసరి రవి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గా దేవులపల్లి సతీష్ కుమార్ ఎన్నికయ్యారు.అదే విధంగా పరకాల పట్టణ పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలు గా శ్రీమతి వేముల సధారాణి, ప్రధాన కార్యదర్శి గా శ్రీమతి కదారి అమరావతి, కోశాధికారిగా శ్రీమతి దాసరి పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా ప్రముఖ జర్నలిస్టు మెండు రవీందర్, మెరుగు శ్రీనివాస్ వ్యవహారించగా పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు డాక్టర్ కాశయ్య , ప్రధాన కార్యదర్శి చిదురాల దేవేందర్, మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి బిక్షపతి ట్రస్ట్ బోర్డు మెంబర్ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికి, సంఘ సభ్యుల సంక్షేమానికి, యువతను సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, పద్మశాలి సమాజ అభ్యున్నతికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.నూతన కార్యవర్గానికి పలువురు పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# అంగన్వాడీ,ఆశ వర్కర్ల సేవలు అమూల్యం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు చేస్తున్న సేవలు అమూల్యమని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నాగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినం,ఆయన ప్రజాజీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా శ్రీరాంపూర్ జోన్‌లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ,ఆశా వర్కర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రజా సేవకు ప్రతీకగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.పసిపిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు గర్భిణీలు,బాలింతల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.ఒక దేశ భవిష్యత్తు ఆ దేశ బాలల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని,చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.ఇంటి వద్ద తల్లిదండ్రులు పిల్లలను ఎంత ప్రేమగా చూసుకుంటారో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ప్రతి చిన్నారిని అంతే ఆప్యాయతతో చూసుకునే అంగన్వాడీ దీదీల సేవలు వెలకట్టలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ పట్టి వెంకటకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు కమలాకర్ రావు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పచ్చ స్వప్న, శ్రీరాంపూర్ జోన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రేణుక,సేవా సంకల్ప్ అభియాన్ కో-కన్వీనర్ బొంగోని శిరీష,స్వరూపరాణి, సృజన,శ్రీరాంపూర్ జోన్ అధ్యక్షులు సత్రం రమేష్, ప్రధాన కార్యదర్శులు పొన్నవేని సదయ్య,బద్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా,నియోజకవర్గ ఇంచార్జిగా పుల్లూరి

## కుమారస్వామిని నియమించిన రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు

**నర్సంపేట అక్టోబర్ 4 ( జనం సాక్షి)** నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి కుమారస్వామిని. బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియోజకవర్గ ఇంచార్జిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు నియామక పత్రం అందచేశారు.హైద్రాబాద్ హిమాయత్ నగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామి. వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీ బొట్ల శ్రీనివాస్. కౌన్సిల్ సభ్యులు ఓదెల భద్రయ్యల సమక్షంలో ఈ నియామక పత్రం పుల్లూరి కుమారస్వామిని .నియమిస్తూ అందచేశారు. అక్టోబర్ 16న వరంగల్ జిల్లా 2 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయడానికి, నర్సంపేట నియోజకవర్గంలో బిసి హక్కుల సాధన సమితిని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పుల్లూరి కుమారస్వామి తెలిపారు.



# బెల్ట్ షాపులను అరికట్టాలి

● సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులకు వినతి

**పాలకుర్తి, అక్టోబర్ 04 (జనంసాక్షి) :** పాలకుర్తి మండలంలోని 36 గ్రామ పంచాయతీల పరిధిలో నిరంతరంగా బెల్ట్ షాపు దుకాణాల ద్వారా మద్యం విక్రయిస్తూ పేదల, అణగారిన వర్గాల జేబులు గుల్ల చేస్తూ, వారు అనారోగ్యం పాలై వారి పిల్లలు, భార్యలు అనాధలుగా మారుతున్నరని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పాలకుర్తి మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కలిసి ఆదివారం ఎక్సైజ్ సీఐ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కళింగ రాజు మాట్లాడుతూ పాలకుర్తి మండల కేంద్రంతో పాటు 36 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 150 నుండి 200 వరకు మద్యం దుకాణాలు అక్రమంగా నిర్వహిస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ అడిగిన వారిని బెదిరిస్తున్న సంఘటనలు ఉన్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు పట్టి పట్టనట్లు వ్యవహరించడంలో అంతర్యమేమిటని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఈ మద్యం దుకాణాల నిర్వహణ వల్ల అనేకమంది పేదలు, అణగారిన వర్గాలకు చెందిన యువత మద్యానికి బానిసై ఇండ్లలో భార్యాబిడ్డలను వేధింపులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్న సందర్భాలు, తగువులాటలు పోలీస్ స్టేషన్ వరకు వచ్చి. పచ్చనిసంసారంలో చిచ్చు లేపుతున్న మద్యం దుకాణాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు మద్యం సిండికేట్ వ్యాపారులు ఇచ్చే మామూళ్లకు ఆశపడి అణగారిన వర్గాల కుటుంబాలలో చిచ్చు రేపుటకి కారణమవుతున్నారని కళింగరాజు అన్నారు. వెంటనే మండల కేంద్రంతో పాటు అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై దాడులు నిర్వహించి షాపులను మూయించవలసిందిగా కళింగ రాజు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు గాయాల బాబు. గ్యార రాజు. పెద్ది రాహుల్. తూర్పాటి సారయ్య. కొన్నె బిద్రి. తదితరులు పాల్గొన్నారు.



# కాసం ఫ్యాషన్స్ భవనంపై సందేహాలు!

అధికారికంగా తనిఖీ చేసి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నది స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు. వాణిజ్య అవసరాల కోసం నిర్మించిన భారీ భవనాల్లో ప్రజల భద్రతే ప్రధాన అంశంగా ఉండాలని, అనుమతులు ఉన్నాయన్న ఒక్క కారణంతో భద్రతా ప్రమాణాలపై నిర్లక్ష్యం చేయరాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాసం ఫ్యాషన్స్ భవనం విషయంలోనూ అన్ని అనుమతులు, భద్రతా ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్నది సంబంధిత అధికారులు స్పష్టం చేస్తే ప్రజల్లో నెలకొన్న సందేహాలకు తెరపడే అవకాశం ఉంది.

## మూడు దశాబ్దాల తర్వాత ఒక్కటైన బాల్యమిత్రులు

ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ అనుబంధాన్ని చాటుకున్నారు.

**గురువులకు ఘన సత్కారం**

తమ జీవితాలకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత బాటలో నడిపించిన గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. అప్పటి గురువులు దశరథ రామయ్య, షరీఫ్, వీరస్వామి, శ్రీనివాస్‌తో పాటు ప్రస్తుత పాఠశాల హెచ్ఎం భాస్కర్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. గురువులను సన్మానించుకోవడం తమ జీవితంలో మరిచిపోలేని అనుభూతిగా పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులంతా తమ ప్రస్తుత జీవిత విశేషాలను పంచుకుంటూ, భవిష్యత్‌లోనూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల తమకు కేవలం చదువు నేర్పిన ప్రదేశమే కాకుండా జీవితాంతం నిలిచిపోయే స్నేహబంధాలను అందించిన వేదిక అని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోనగిరి సత్యనారాయణ, పవన్‌కుమార్, ధనుంజయ్, హనుమంతు, నాగభూషణం, యాకయ్య, మైసయ్య, హరినాయక్, నవీన్, మహమ్మద్ హుస్సేన్, అరుణ, భగవతి, జ్యోతి, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు

## బీజేవైఎం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాజా శ్యాంసుందర్



**ధర్మసాగర్ అక్టోబర్ 4 (జనం సాక్షి) :** ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన గాజా శ్యాంసుందర్ ను బి జె వై ఎం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ నియమించడం జరిగింది అనంతరం గాజా శ్యాంసుందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పజెప్పిన జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ కి మరియు బీజేవైఎం అధ్యక్షుడు హరీష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు జిల్లా పార్టీ లోను ముఖ్య నాయకులు మరియు ధర్మసాగర్ మండల నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**శాయంపేట, అక్టోబర్ 4 (జనం సాక్షి) :** ఉరి వేసుకుని ఓ వ్యక్తి మరణించిన సంఘటన మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుపల్లి గ్రామానికి చెందిన ఆడప నాగరాజు కు సంవత్సర క్రితం ఎడమ కాలు రోటు వెటర్లో పడి ఎముకలు విరిగినట్టు తెలిపారు. ఈ క్ర మంలో ఆ వ్యక్తి చికిత్స పొందుతున్నాడు. నొప్పి తగ్గకపోవడంతో కాలు ఇన్ఫెక్షన్ అయినట్టు తెలిపారు. వైద్యులు కాలు తీసేయాలని సూచించడంతో కాలు లేకుండా ఎలా బ్రతకాలని, మనస్తాపానికి గురైన నాగరాజు ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య అడప అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సభను విజయవంతం చేయండి

● ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ

**టేకుమట్ల అక్టోబర్ 04 (జనంసాక్షి) :** అక్టోబర్ 6న ఉస్మానియా , యూనివర్సిటీ హైదరాబాదులో నిర్వహించబోయే ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ కోరారు. ఎంఎస్పి టేకుమట్ల మండల అధ్యక్షులు మాదుగుల వీరయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైదరాబాదులో నిర్వహించే ఎమ్మెస్ ఎఫ్ జాతీయ సభలను విజయవంతం చేయాలని టేకుమట్ల మండలంలోని విద్యార్థులు నిరుద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు అన్నారు అనతరం వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 ఏళ్ల పోరాటం కొనసాగించామని అందువల్ల వర్గీకరణ ఫలాలు వృధాగా పోకుండా విద్య




ఉద్యోగ రంగాలలో ఎస్సీ వర్గీకరణ 9 శాతం ఫలితాలను సంపూర్ణంగా అందుకునే విధంగా విద్యార్థులు నిరుద్యోగులు తమ నైపుణ్యాన్ని సామర్థ్యాన్ని పెంచుకోవాలని డ్రెస్ కోడ్ తో రావాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రాంచందర్ మాదిగ మండల సీనియర్ నాయకులు రేణికుంట్ల శంకర్ మాదిగ

## తోటి స్నేహితునికి 'సింగరేణి హైస్కూల్ పాత విద్యార్థుల' ఆర్థిక సహాయం

**తాండూర్, అక్టోబర్ 04(జనం సాక్షి) :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం సింగరేణి హైస్కూల్ 1989-90 బ్యాచ్‌కు చెందిన పాత విద్యార్థులు తమ స్నేహాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతూ హుజురాబాద్‌లో ఉంటున్న తమ క్లాస్‌మేట్ నెల్లి శ్రీనివాస్‌ను ఆదివారం వారి బ్యాచ్ స్నేహితులు స్వయంగా కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న స్నేహితులు, వైద్య ఖర్చుల నిమిత్తం తమ వంతు సహాయంగా రూ. 40,000 (నలభై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టసమయంలో అండగా నిలిచిన తోటి స్నేహితులకు, వారి ఉదారత్వానికి నెల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు



పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

## బైంసా డివిజన్ ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రఫర్స్ అధ్యక్షుడిగా గట్ల హరీష్

**బైంసా, అక్టోబర్ 04 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా బైంసా డివిజన్ ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం సురలోక్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ముధోల్ తాలూకాలోని అన్ని మండలాలకు చెందిన ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ సభ్యులు ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గట్ల హరీష్, ప్రధాన కార్యదర్శిగా జాదవ్ వెంకట్, కోశాధికారిగా రాథోడ్ రాహుల్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గట్ల హరీష్ మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల సమస్యల పరిష్కారంతో పాటు వారి అభివృద్ధే ధ్యేయంగా ముందుకు



సాగుతామని తెలిపారు. అసోసియేషన్ సభ్యులందరినీ కలుపుకొని పనిచేస్తామని పేర్కొన్నారు.

## విస్డం పాఠశాల ప్రతిభకు గుర్తింపు

**ముగ్గురు ఉపాధ్యాయినిలకు జిల్లా అవార్డులు**

**పర్వతగిరి అక్టోబర్ 4 జనం సాక్షి) :** విస్డం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయినిలు శ్రీలేఖ, గౌతమి, సునీతలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు. వరంగల్‌లోని నాని గార్డెన్‌లో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మ), వరంగల్ డిస్ట్రిక్ట్ అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (వడుప్సా) ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, నర్సంపేట ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీలేఖ, గౌతమి, సునీతలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. అవార్డులు పొందిన ఉపాధ్యాయినిలను పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రావు, రాష్ట్ర కార్యదర్శి రమేష్ రావు , జిల్లా అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, భూపాల్ రావు , దండపంతుల రామ్మూర్తి , రాధ కృష్ణ, అశోక్, రాజు, దేవేందర్ , జిల్లా డిసిసిబి కార్యదర్శి కృష్ణమూర్తి వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

